కేటీఆర్ సార్.. మీరైనా ఆదుకోండి

- మా సమస్యలు పరిష్కరించండి
- మాజీ మంత్రి కేటీఆర్‌కు మున్సిపల్ కార్మికుల వినతి


మాజీ మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకుడు కోడం రమణ

కలెక్టరేట్, అక్టోబర్ 25: 'కేటీఆర్ సార్.. మీరైనా ఆదుకోండి. మా సమస్యలు పరిష్కరించండి' అంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు మొరపెట్టుకున్నారు. సిరిసిల్ల మున్సిపల్‌లో స్థానికంగా నెలకొన్న పీఎఫ్, ఈఎస్ఐ, పీఆర్సీ బకాయిలు, ఇతర సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం సిరిసిల్లలోని క్యాంపు ఆఫీసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ పట్టణాలను క్లీన్‌గా ఉంచేందుకు మున్సిపల్ కార్మికులు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తమ ఆరోగ్యాలను సైతం లెక్క చేయకుండా పనిచేస్తున్నారన్నారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అందించాలని ఏండ్లుగా ఆందోళన చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అందిస్తామని హామీ ఇచ్చి, గద్దెనెక్కాక విస్మరించిందని మండిపడ్డారు. సిరిసిల్ల బల్దియాలో కార్మికులకు సంబంధించి పీఎఫ్ సమస్య ఏండ్లుగా వేధిస్తున్నదని, ఐదు నెలల పీఆర్సీ బకాయిలు రావాల్సి ఉందని, అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలను పర్మినెంట్ చేసి కనీస వేతనాలను అందించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలు అందించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ కార్మికులందరూ పనులు బంద్ చేసి చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్‌దాస్ గణేశ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాసారపు శంకర్, సుల్తాన్ నర్సయ్య, రాజయ్య, భారతమ్మ, నరేశ్, బాబా కిషన్, ఉమ, లక్ష్మి తదతరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- పీహెచ్‌సీల పనితీరుపై అధికారులతో సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, అక్టోబర్ 25 : జిల్లాలోని పీహెచ్‌సీల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కలెక్టరేట్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పని తీరు, వాటి సమస్యలు, సిబ్బంది కొరత తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని 2 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 13 పీహెచ్‌సీలు, వాటి పరిధిలోని సమస్యలు, అవసరమైన మౌలిక వసతులు, జెనరేటర్, సివిల్ పనుల మరమ్మతులు, ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలు, ఔట్ పేషెంట్ వివరాలు, గర్భిణుల ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్, ఎన్‌సీడీ సర్వేపై కలెక్టర్ పీహెచ్‌సీ వారీగా సమీక్షిస్తూ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పీహెచ్‌సీలు, సబ్ సెంటర్ల పరిధిలో ఔట్ పేషంట్ సంఖ్య పెంచాలన్నారు. జిల్లా కేంద్రంలోని డయాగ్నస్టిక్ హబ్‌ను వినియోగించుకోవాలన్నారు. దవాఖానలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, వసంతరావు,అధికారులు పాల్గొన్నారు.

21వ అఖిల భారత పశుగణన పోస్టర్ ఆవిష్కరణ

కలెక్టరేట్, అక్టోబర్ 25 : 21వ అఖిల భారత పశుగణన తెలంగాణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సందీ ప్ కుమార్ ఝా 21వ అఖిల భారత పశుగణన తెలంగాణ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కాగా, 21వ అఖిల భారత పశుగణన 25 అక్టోబర్ 2024 నుంచి 28 ఫిబ్రవరి 2025 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పశు గణన డిజిటల్ ప్లాట్ ఫారమ్ (భారత్ పశుదాన్ పోర్టల్)లో పశు గణన జరుగుతుందని అధికారులు వివరించారు. ఎన్యూమరేటర్ల పనిని మండల స్థాయిలో సూపర్‌వైజర్లు పర్యవేక్షిస్తారని, దీని కోసం ఆ మండలానికి చెందిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌లకు బాధ్యతలు అప్పగిస్తున్నామన్నారు. అదనపు రెవెన్యూ కలెక్టర్ ఎన్ భీమ్యానాయక్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, పశు వైద్య అధికారులు పాల్గొన్నారు.

దీక్షలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్‌ల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కరుణాకర

రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం

మాజీ సర్పంచ్‌ల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 25 : మాజీ సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని మాజీ సర్పంచ్‌ల జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్ హెచ్చరించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌ల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారానికి 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 28న రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపల్లి సురేందర్‌రావు, జేఏసీ నాయకులు దుమ్మ అంజయ్య, శివజ్యోతి, లక్ష్మణ్, శ్రీనివాస్, ఎల్లం, నర్సయ్య, ఎల్లం, సుమతి, నారాయణ పాల్గొన్నారు.

సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ అఖిల్ మహాజన్

ఘనంగా పోలీసు అమరవీరుల వారోత్సవాలు

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 25 : జిల్లా పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్, 17వ బెటాలియన్ సంయుక్తంగా నిర్వహించిన బైక్ ర్యాలీని ఎస్పీ అఖిల్ మహాజన్, 17వ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్ రావు ప్రారంభించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి గాంధీ, అంబేద్కర్ చౌక్ మీదుగా ఎస్పీ కార్యాలయానికి బైక్ ర్యాలీ తీశారు. అనంతరం నేతన్న చౌక్ నుంచి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఎస్పీ ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శనివారం స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించే రక్తదాన శిబిరంలో ప్రజలు, యువత భారీ సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, పట్టణ సీఐ కృష్ణ పాల్గొన్నారు.

మర్రిపల్లి చెరువు పనులు ప్రారంభం

వేములవాడ రూరల్, అక్టోబర్ 25 : మర్రిపల్లి గ్రామంలోని రిజర్వాయర్ పనులు ప్రారంభమయ్యాయి. ఎల్లంపల్లి శ్రీపాదరావు ప్రాజెక్ట్ ఫేస్2లో భాగంగా మర్రిపల్లి రిజర్వాయర్ పనులు పెండింగ్‌లో ఉండగా, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో పనులు ప్రారంభమయ్యాయి. రిజ్వర్వాయర్ పనులు త్వరగా పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ

కోనరావుపేట, అక్టోబర్ 25 : మండల రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మ్యాకం వేంకటేశం, ప్రధాన కార్యదర్శిగా గాలిపల్లి సంతోష్, ఉపాధ్యక్షుడిగా వంగరి లక్ష్మీప్రసాద్, మహిళా ఉపాధ్యక్షుడిగా కట్టా రాజమణి, కోశాధికారిగా శిలగాని మహేశ్, కార్యదర్శులుగా గుంటుకు సతీష్, మడుగుల రేణుక ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

కోనరావుపేట, అక్టోబర్ 25 : ప్రభుత్వం పీఆర్సీ వెంటనే అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జంగిటి రాజు డిమాండ్ చేశారు. మండలంలోని నిజామాబాద్, కోనరావుపేటతో పాటు పలు పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఎస్‌ను రద్దు చేయడంతో పాటు పాత పెన్షన్‌ను అమలు చేయాలన్నారు. అలాగే 317జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాకు రప్పించే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్‌రావు, జిల్లా కోశాధికారి రవీందర్, ఎంఎస్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు గాలిపెల్లి సంతోష్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పురస్కారానికి బ్లెస్సీ ఎంపిక

కోనరావుపేట, అక్టోబర్ 25 : మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు ప్రకృతి ప్రకాశ్ కూతురు బ్లెస్సీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 27న హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు. కాగా, బ్లెస్సీని పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు శుక్రవారం అభినందనలు తెలిపారు.

రహదారి నిర్మాణానికి భూమిపూజ

వేములవాడ, అక్టోబర్ 25 : వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో సీసీ రహదారి నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ ఎస్ఎఫ్‌సీ నిధులు రూ. 5 లక్షలతో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సీసీ రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. కమిషనర్ సంపత్ రెడ్డి, వైస్ చైర్మన్ మహేశ్, ఏఈ నర్సింహస్వామి, టీపీవో అన్సార్, కౌన్సిలర్లు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఇల్లంతకుంట, అక్టోబర్ 25 : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తీగల పుష్పలత అత్త రత్నవ్వ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యుడు ఓరుగంటి ఆనంద్ బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట బట్టి చంద్రమౌళి, ఆనందరెడ్డి ఉన్నారు.

కనగర్తి పాఠశాల తనిఖీ

కోనరావుపేట, అక్టోబర్ 25 : మండలంలోని కనగర్తి గ్రామంలో జిల్లా, మండల పరిషత్ పాఠశాలను ఏంఈవో మురళీనాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో తరగతి గదుల్లో తిరుగుతూ ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును పరిశీలించడంతో పాటు విద్యార్థులకు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. హెచ్ఎం వినోద్‌కుమార్, ఉపాధ్యాయులు మధు, కనుకయ్య ఉన్నారు.

ఇసుక లారీ పట్టివేత

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 25: ఇసుక అక్రమంగా తరలిస్తున్న లారీని బొప్పాపూర్ శివారులోని సత్తెపీరీల దర్గా వద్ద పట్టుకున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. బుధవారం దర్గా వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా కామారెడ్డి వైపు వెళ్తున్న ఇసుకలోడుతో ఉన్న లారీని ఆపి అనుమతి పత్రాలపై ఆరా తీయగా అక్రమమని తేలింది. దీంతో లారీని సీజ్ చేసి డ్రైవర్ చొప్పరి స్వామి, ఓనర్ పెంటల రమేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

ఆలయంలో చోరీ..

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 25: బండలింగంపల్లిలోని హనుమాన్ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. ఎస్ఐ రమాకాంత్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఆకారం రాజవ్వ గురువారం రాత్రి రోజు లాగే గుడిని శుభ్రం చేసి ఇంటికి వెళ్లింది. శుక్రవారం ఉదయం వెళ్లే సరికి తాళం, హుండీ పగుల గొట్టి అందులో నుంచి సుమారు రూ. 5 వేలు చోరీ చేసినట్లు గుర్తించారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ ఉత్తం రాజం ఠాణాలో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

వరకట్నం వేధింపుల కేసు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 25: అదనపు వరకట్నంపై వేధించినందుకు భర్తతో పాటు ఇద్దరు కుటుంబ సభ్యులపై కేసు నమోదు అయినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. శుక్రవారం వివరాలను ఎస్ఐ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన మంచిర్యాల అఖిలను కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మోషన్‌పూర్‌కు చెందిన నరేశ్‌తో వివాహం 2014లో జరిగింది. కొంత కాలంగా భర్త నరేశ్, ఆడపడుచు కృష్ణవేణి, ఆమె భర్త చంద్రం అదనంగా మరో రూ. 5 లక్షలు కట్నంగా తేవాలని వేదింపులకు గురి చేస్తున్నారు. ఈ మేరకు బాధితురాలు అఖిల ఠాణాలో ఇచ్చిన పిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

టీఎస్‌యూటీఎఫ్ కార్యవర్గం

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 21 : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) తంగళ్లపల్లి మండల నూతన కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్‌రావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శివరాత్రి సంతోష్, ప్రధానకార్యదర్శిగా చింతకింది నాగరాజు, ఉపాధ్యక్షుడిగా కొక్కుల బాలరాజు, మహిళా ఉపాధ్యక్షురాలిగా కోడం ప్రశాంతి, కోశాధికారిగా ఎస్ సుధీర్‌కుమార్, అడిట్ కమిటీ కన్వీనర్‌గా చామంతుల ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి రమేశ్, కోశాధికారి పరకాల రవీందర్, సభ్యులు అభినందించారు.

కార్తీకమాస ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

వేములవాడ టౌన్, అక్టోబర్ 25 : నవంబర్ 2వ తేదీ నుంచి కార్తీకమాసం ప్రారంభమవుతున్న దృష్ట్యా రాజన్న ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో వస్తారని వారికి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని ఆలయ ఈవో వినోద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆలయ కార్యాలయంలో అర్చకులతో ఈవో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కార్తీక మాసంలో అధికసంఖ్యలో భక్తులు వస్తారని, వారు నిర్వహించుకునే పూజలకు ఇబ్బందులు కలుగకుండా అర్చకులు భక్తులకు సహకరించాలన్నారు. భక్తులకు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా చాగంటి కోటేశ్వర్‌రావు, గరికపాటి నర్సింహరావు, సామవేదం షణ్ముఖ శర్మ లాంటి వారితో ప్రవచన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందేమోనని దేవాదాయశాఖ అధికారుల ఆదేశాలమేరకు నిర్వహించాలని అనుకుంటున్నామన్నారు. ఆలయ స్థానాచార్యులు భీమాశంకర్, ప్రధానార్చకులు ఈశ్వరగారి సురేశ్, చంద్రగిరి శరత్, తిరుపతిరావు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 25: సిరిసిల్ల మున్సిపల్ 9వ వార్డు పరిధిలోని సర్దాపూర్‌లో శుక్రవారం ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు స్థానిక కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణతో కలిసి ఆమె ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఏఎంసీ డైరెక్టర్లు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట : గొల్లపల్లితో పాటు పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ సాబెరా భేగం శుక్రవారం ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ రామగిరి సుధీర్‌రావు, వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి ఉన్నారు.

రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ముస్తాబాద్, అక్టోబర్ 25 : ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కొత్త బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా తీశారు. అనంతరం తహసీల్దార్ సురేశ్‌కు వినతిపత్రం అందజేశారు. రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంత్రులను ముట్టడిస్తామని హెచ్చరించారు. వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్ : ధర్నా చేస్తున్న నాయకులు

ఇల్లంతకుంట, అక్టోబర్ 25 : రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మండల ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్, అక్టోబర్ 25 : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు కార్యదర్శి సాయిభరత్, శివ, నాయకులు ప్రభాస్, రవితేజ, అఖిల్, రవి, సంతోష్, రిజ్వన్ పాల్గొన్నారు.

డాక్టర్ చందర్‌ను అభినందిస్తున్న కేటీఆర్

డాక్టర్ చందర్‌ను అభినందించిన మాజీ మంత్రి కేటీఆర్

ముస్తాబాద్, అక్టోబర్ 25 : మండలంలోని సేవాలాల్‌తండాకు చెందిన డాక్టర్ చందర్ సిద్దిపేట జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎంపిక కావడంపై సిరిసిల్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ చందర్‌ను అభినందించారు. బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జిల్లా వెంకటస్వామి, నాయకులు ఉన్నారు.

ఈసీజీపై వైద్యులకు శిక్షణ శిబిరం

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 25: ప్రాథమికంగా గుండె జబ్బును గుర్తించడంలో ఈసీజీ కీలకమైందని గుండె వైద్య నిపుణుడు పబ్బ అనీష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రుచి బంకెట్ హాల్‌లో మెడికవర్ హాస్పిటల్(కరీంనగర్) ఆధ్వర్యంలో ఈసీజీపై శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అనీష్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా గుండె పనితీరును ఈసీజీ ద్వారానే నిర్ధారించవచ్చన్నారు. మెడికవర్ దవాఖాన సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, కరుణాకర్, సిబ్బంది శ్రీకాంత్, లక్ష్మీరాజం ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కొత్తపల్లి విద్యార్థి

గంభీరావుపేట, అక్టోబర్ 25 : మండలంలోని కొత్తపల్లి పాఠశాలకు చెందిన కే శివసాయి రాష్ట్రస్థాయి ఉషు పోటీలకు ఎంపికయ్యాడు. ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి అండర్ 19 ఉషు పోటీల్లో విద్యార్థి ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. కాగా, శుక్రవారం కరీంనగర్ జిల్లా ఒలంపిక్ సెక్రటరీ జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి విద్యాసాగర్, కోచ్ విక్రమ్ విద్యార్థిని అభినందించారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

బోయినపల్లి, అక్టోబర్ 25 : హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని జిల్లా సీఐటీయూ కమిటీ సభ్యుడు గురీజల శ్రీధర్ శుక్రవారం అన్నారు. మండలంలోని తడగొండ గ్రామంలో హమాలీ కార్మికుల సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు. కొన్నేళ్ల నుంచి హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే 50 ఏండ్లు పైబడిన కార్మికులకు రూ. 5 వేల పెన్షన్ అందించాలన్నారు. హమాలీ కార్మికులకు ఆరోగ్య భద్రత హెల్త్ కార్డులను ఇవ్వాలన్నారు. సీఐటీయూ నాయకులు తడగొండ గ్రామ హమాలీ సంఘం అధ్యక్షులు, కోరే మల్లయ్య, కార్మికులు, రవీందర్, సీహెచ్ రాజశేఖర్, పరుశరాములు, గజ్జె పీరయ్య, తోట మహేశ్ , వెంకటేశ్ పాల్గొన్నారు.

నేరం చేస్తే శిక్ష తప్పదు

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 25 : అధికారులు సమన్వయంతో పని చేసి, నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శుక్రవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోర్టు పీపీలు, కోర్టు కానిస్టేబుళ్లకు అభినందన ప్రోత్సాహకాలు అందజేసి, మాట్లాడారు. గడిచిన ఏడాది కాలంలో 61కిపైగా కేసుల్లో నేరస్తులుగా ఉన్న వారికి జైలు శిక్ష, మూడు కేసులో జీవిత ఖైదు కోర్టు ద్వారా విధించినట్లు తెలిపారు. పీపీ లక్ష్మీప్రసాద్‌తో పాటు పలువురికి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య ఉన్నారు.

కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

రాజన్న హుండీ లెక్కింపులో భద్రత డొల్ల

- లెక్కింపులో ఉద్యోగుల చేతివాటం

వేములవాడ, అక్టోబర్ 25 : రాజన్న ఆలయ హుండీ లెక్కింపులో భద్రత, పర్యవేక్షణ అంతా డొల్లనేనని తేలింది. హుండీ లెక్కింపులో ఒప్పంద ఉద్యోగి నగదు కాజేసే ప్రయత్నాన్ని ఆలయ భద్రతా సిబ్బంది గుర్తించినట్లు తెలిసింది. అయితే సదరు వ్యక్తి తీరుపై అనుమానం వచ్చి తనిఖీ చేయగా దాదాపు రూ. 2 లక్షలు కాజేసే ప్రయత్నం చేశాడు. కానీ, అధికారులు బయటకు తెలవకుండా జాగ్రత్త పడడం అనుమానాలకు తావిస్తోంది. అయితే సదరు ఒప్పంద ఉద్యోగి కొంత నగదు కాజేసే ప్రయత్నం చేశాడని వీవో వినోద్‌రెడ్డి తెలిపారు. కాగా, గురువారం నిర్వహించిన హుండీ లెక్కింపులో నగదు కాజేసే ప్రయత్నం రాజన్న ఆలయంలో చర్చనీయాంశంగా మారింది. కాంట్రాక్టు ఉద్యోగి ఒకరు నగదు తీసుకువచ్చిన సంచిలో రూ. 500 నోట్ల కట్టలు రెండు, మరో విదేశీ కరెన్సీ కట్టను కూడా పక్కకు పడేసినట్లు తెలిసింది. అందులో గుట్టు చప్పుడు కాకుండా తరలించేందుకు ప్రయత్నించిన నేపథ్యంలోనే భద్రతా సిబ్బంది అనుమానం వచ్చి తనిఖీ చేయడంతో వ్యవహారం వెలుగు చూసినట్టు తెలిసింది. అయితే సదరు ఉద్యోగిని వెంటనే బయటికి పంపి తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

నగదు అపహరణ ప్రయత్నం నిజమే

రాజన్న సన్నిధిలో గురువారం నిర్వహించిన హుండీ లెక్కింపులో కాంట్రాక్టు ఉద్యోగి ఒకరు అనుమానాస్పదంగా వ్యవహరించగా భద్రతా సిబ్బంది గమనించి పట్టుకున్నారు. కొంత నగదును అపహరణకు ప్రయత్నించిన విషయం నిజమే. సదరు ఉద్యోగిని విధుల్లోంచి తొలగించాం. హుండీ లెక్కింపును మరింత కట్టు దిట్టం చేస్తాం.

– వినోద్ రెడ్డి, ఈవో వేములవాడ

PUBLIC NOTICE

General public are hereby informed that my cilent M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist.Rajanna Siricilla agreed to accord Loan to Ramindla Revathi W/o.Ashok Aged 22 Yrs, Occ: House wife R/o.H.No. 2-95, Dumala V/o. Yellareddypet M/o. Rajanna Sircilla Dist. (Borrower / Property Holder) mortgage of the schedule referred property. The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or Objection of whatsoever nature may put forth their claims before me within (5) days of this notice. The objections raised afterwards shall